మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 10 మార్చి 2024 పేజీలు 8

# కాంగ్రెస్ ఆశలన్నీ జీవన్‌రెడ్డి వైపే

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధన ప్రభావం
- ప్రజా ప్రతినిధులకు బంఫర్ ఆఫర్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆసక్తి రేపుతున్నాయి. కాంగ్రెస్ బిఆర్‌యస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి ఆశించిన మేరకు స్థానిక సంస్థల్లో ఓట్లు లేకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి అస్సలు పట్టించుకోవడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిఆర్‌యస్ హయాంలో ఎమ్మెల్సీ ఉన్న ఆయన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక ఎమ్మెల్యే కావడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ స్థానానికి ఖాళీ ఏర్పడడంతో ఎన్నికల కమీషనర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల నాల్గొవ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలు కాగా 11వ తేదీ వరకు నామినేషన్లు ఉంటాయి. 12న పరిశీలన, 14న విరమణ, 28న పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. 776 మంది ఎంపిటిసిలు, 71 మంది జడ్‌పిటిసిలు, 374 మంది కౌన్సిలర్లతోపాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీసియో మెంబర్లు కలిపి మొత్తం 1450 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికలు రెండు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్‌యస్ పార్టీ నుండి అనేక మంది కౌన్సిలర్లు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు పార్టీలు మారారు. గతంలో టిఆర్‌యస్ అధికారంలో ఉండగా పలు మున్సిపాలిటిలో మండలాల్లో ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే పెద్ద సంఖ్యలో ఉన్నారు. అయితే త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి యువ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. బిఆర్‌యస్ నుండి మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ నవీన్ రెడ్డిని బిఆర్‌యస్ ప్రకటించింది. గతంలో టిఆర్‌యస్ ఎంపిగా పోటీచేసి గెలుపొందిన సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర వహించిన ఆయన సోదరుని కుమారుడు అయిన జీవన్‌రెడ్డి నేరుగా ప్రత్యక్ష రాజకీయాలకు దిగడంతో కాంగ్రెస్ అండదండలు ఇచ్చింది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్ బహిరంగ సభలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాగా కాంగ్రెస్ ఉమ్మడిజిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు గెలుపొందడంతో పాటు కొత్తవ్యక్తి జీవన్‌రెడ్డి అభ్యర్థిగా ఖరారు కావడంతో కాంగ్రెస్ పార్టీ జీవన్‌రెడ్డిపైనే ఆశలు పెట్టుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓట్లే కీలకం కావడంతో రెండు పార్టీలు నువ్వా నేనా అనే రీతిలో తలపడనున్నాయి. మరో ప్రక్క పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపత్యంలో అధికార ప్రతిపక్ష పార్టీలు



మిగతా 2లో



# యథేచ్ఛగా ఫిల్టర్ ఇసుక తరలింపు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని ఇప్పటూర్ లోకిరేవు మల్లారెడ్డిపల్లి కారూరు చౌటపల్లి గ్రామల పరిధిలోని వాగులలో ఇసుక ఫిల్టర్ దందా జోరుగా మళ్ళీ కొనసాగుతోంది. రెవెన్యూ పోలీసు అధికారులు గతకొన్ని రోజుల క్రితం చర్యలు తీసుకుంటామని చెప్పారు కానీ నెల రోజుల పాటు ఉన్నట్లు ఉండి మళ్లీ ఫిల్టర్ ఇసుక తరలింపు ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా రాత్రి పగలు తేడా లేకుండా కొనసాగిస్తున్నారు.ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో చుట్టుపక్కల ఉన్న రైతుల బోరు బావులు అడుగంటి పోతున్నాయి అని ఒకవైపు ఇబ్బందులు పడుతున్నారు అని ఆయా గ్రామాల రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు.ఇసుక ఫిల్టర్ దందా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు కానీ తమకేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు అని ఆయా గ్రామాల ప్రజలు రైతులు అంటున్నారు.

# మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ వైద్య సేవలు అందించడం ఆదర్శనీయం
- ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం ప్రారంబించిన మంత్రి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి సీతక్క






**అమ్రాబాద్ (లింగాల), మేజర్ న్యూస్ :** మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ఆదర్శనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి సీతక్క అన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండల పరిధిలో గల మాచారం గ్రామంలో అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరము ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చెంచు గిరిజనుల విల్లంబులు చేత పట్టి సాంప్రదాయ రీతిలో మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాలను మొబైల్ వెహికల్ సర్జికల్ క్లినిక్లను ప్రారంభించి కంటి యొక్క పరీక్షలను చేపించుకొని అక్కడ ఉన్న శంకర్ నేత్రాలయ సిబ్బందితో కలిసి జరుగుతున్న చికిత్సలను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న చికిత్సలను గురించి అడిగి తెలుసుకుని ప్రజలందరూ కూడా యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పిటిసి డా. చిక్కుడు అనురాధ వంశీకృష్ణ లకు

మిగతా 2లో





## కాంగ్రెస్ ఆశలన్నీ జీవన్‌రెడ్డి వైపే

(మొదటిపేజీ తరువాయి)

అధిపత్యం కోసం పోరు పడుతున్నాయి. ఈ జిల్లాలో టిఆర్‌యస్‌కు చెందిన అనేక మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఉండడంతో ఆ పార్టీ ఓటర్లను గాలం వేసే పనిలో నిమగ్నమైంది. జిల్లాకు చెందిన ముఖ్యమైన మాజీ ప్రతినిధితో పాటు అనేక మంది నాయకులు ఇప్పటికే రంగంలోకి దిగి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున ధన ప్రభావం కనిపిస్తుంది. కౌన్సిలర్లు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలకు పార్టీలు బంఫర్ ఆఫర్ ప్రకటించే అవకాశాలు లేకపోలేదు అని పలువురు అంటున్నారు.

## మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని కూడా అందించడం దీని యొక్క నిర్వాహకులు అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలతో ప్రజలు ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. మాతృభూమి రుణం తీర్చుకోవడానికి పుట్టిన గడ్డపై మమకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టుటకు దాతలు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని అన్నారు. తమ సొంత గ్రామమైన మాచారం గ్రామంలో గుడి, బడి తో పాటు గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చిన గొప్ప వ్యక్తి రాబోయే రోజుల్లో కూడా ఈ గ్రామంలో మరెన్నో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా చేయాలని కోరుచున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళా సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ కూడా ఎన్నో రోజుల నుండి మీరు కోరుకున్నటువంటి ప్రజా సంక్షేమ పాలన మీకు అందుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాల నుంచి విముక్తి చేయాలనేదే మా ప్రభుత్వ యొక్క లక్ష్యమని త్వరలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేకంగా మహిళలకు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడమే మా ప్రభుత్వ యొక్క ఏకైక లక్ష్యమని అన్నారు. నల్లమల అడవి ప్రాంతంలోని అచ్చంపేట నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రసంగించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ,ఎస్ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఐజ యువత



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్లో శనివారం రోజు నూతనంగా శాంతినగర్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ ని ఐజ సబ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐజ యువత. వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి మండలంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా అన్ని విధాలుగా సహకరిస్తామని యువత పోలీసువారికి తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రియల్ ఎస్టేట్ ఖాలీక్, టైలర్ శేఖర్, దయగల అజయ్, సేతు కుమార్, మనోహర్, అఖిల్, రాజమౌళి తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముస్తాపేట గ్రామంలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన విషాద సంఘటన శనివారం చోటుచేసుకుంది స్థానికులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన సింగారం రఘుగౌడ్ (35) నూతనంగా నిర్మించిన ఇల్లుకు నీళ్ళుపట్టే సమయంలో ప్రమాదవశాత్తు కేబుల్ వైర్ తగలడంతో అది గమనించిన చుట్టుపక్కల కరెంటును బంద్ చేపించి సిపి ఆర్ కూడా చేశారు అయిన ఏ మాత్రం చలనం లేదు చికిత్స నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌ల ముట్టడి విజయవంతం చేయండి

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు




**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల ముట్టడి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు కార్యాలయం నందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి ఇప్పటికీ చాలీ చాలని వేతనాలతో పూట గడవడమే కష్టంగా ఉన్న పరిస్థితులలో 6 నెలలుగా వేతనాలు అందకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది దుర్భరమైనటువంటి జీవితాన్ని గడుపుతూన్నారని అన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారో బార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని ఈనెల 11వ తేదీ నాడు అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమం మరియు 12వ తేదీ నాగర్కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి ధర్నా నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ పని విజయవంతం చేయాలని అన్నారు అప్పటికిని డిమాండ్లు నెరవేరాకపోతే ఈనెల 21 తారీకు రోజు చలో కమిషనరేట్ హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొట్ట మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, అశోక్, వెలుగొండ రాములు, బాలరాజు, బాలస్వామి, పరశురాములు ఇసాక్, మహబూబ్ కృష్ణయ్య, స్వామి మల్లేష్ మైబూస్ బిక్షపతి మైపాల్ కృష్ణయ్య చంద్రమౌళి బాలమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో శివరాత్రి సందర్భంగా శివాలయం ప్రాంగణంలో శివ పార్వతులో కళ్యాణం వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి మరియు ఎంపీటీసీ కిష్టన్న, కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజీల్ రెడ్డి కౌకుంట్ల మండల సీనియర్ నాయకుడు కిషన్ రావు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు శివాలయ కమిటీ సభ్యులు చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు సంబరాలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పాలమూరు ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి ని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కెసి. వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించడం పట్ల శనివారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు బాణసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు క్షీరలీంగేశ్వర స్వామి మఠంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వీట్లు పంచుకున్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో వంశన్నను అత్యధిక మెజారిటీతో గెలుపించెందుకు ప్రతికాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్, సీనియర్ నాయకులు అన్వార్, మండల ఇంచార్జి సాగర్, మైనారిటీ మండల అధ్యక్షులు షైక్ సర్ఫ్రాజ్, గ్రామ అధ్యక్షులు సిద్రం, లక్ష్మి నారాయణ్ గౌడ్ , అసిఫ్, వీరేష్ నాయక్, జవహర్లల్,భీంసి నాయక్, మహేష్, నారాయణ, షకీరప్ప, మారెప్ప, గౌరప్ప, సురేష్ , వెంకటేష్, సతీష్,సిద్దు, నాగేష్, సబ్జెర అలీ, వెంకటేష్ సినియార్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొత్వాల్‌కు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాలె మహ్మద్ కుటుంబం శనివారం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ను ఘనంగా సన్మానం చేశారు. కొత్వాల్ ను న్యూటౌన్ లోని తమ నివాసానికి ఆహ్వానించి మాజీ కౌన్సిలర్ ఫాతిమున్నిసాబేగం, యువనాయకుడు మహ్మద్ ఇమ్రాన్ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత, నాయకులు మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ రహెమాన్, జాకీర్, అవేజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చండి

### - ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ యువనేత కోనం గేరి జనార్ధన్



**నారాయణపెట టౌన్ మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి. జీవో 15ను, ముదిరాజులను, బిసి-డి నుండి బిసి- ఏ లోకి మార్చుటకు, ఈ జీవోను విడుదల చేయడం జరిగింది. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో, ఈ జీవో అమలు కాలేదు. కావున తెలంగాణ ప్రభుత్వంసీఎం రేవంత్ రెడ్డి, ఈ జీవోను దృష్టిలో ఉంచుకొని, వెంటనే అమలు చేయాలని, ముదిరాజ్ యువతకు, రాబోయే ప్రభుత్వ ఉద్యోగాలలో ముదిరాజ్‌లకు, మేలు చేకూర్చే విధంగా బిసి-డి నుండి, బీసీ- ఏ గ్రూపులోకి మార్చుటకు జీవో15 ను వెంటనే అమలు చేయాలని, అలాగే నారాయణపేట జిల్లాలో శాశ్వత ముదిరాజ్ భవనం నిర్మించాలని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యువజన నాయకుడు కోనంగేరి జనార్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎగ్జామినేషన్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లోని పదవ తరగతి పరీక్ష కు సిద్ధమైన విద్యార్థులుకు రామ్ రహీం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఎగ్జామినేషన్ మెటీరియల్, ఎగ్జా మినేషన్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రామ్ రహీమ్ ఫ్రెండ్స్ వ్యవస్థపక అధ్యక్షులు ఇర్ఫాన్ తెలిపారు. కావునా మండలంలోని పదవ తరగతి విద్యార్థులను. కార్యక్రమంలో పాల్గొనేల చేయగలరని ధన్వాడలో గల ప్రభుత్వ బాల రావు ఉన్నత పాఠశాల దగ్గర తేదీ 12-03-2024, సమయంఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

## మహాశివరాత్రి పురస్కరించుకుని గునుముకుల గ్రామంలో అన్నదాన కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని గున్ము క్ల చెన్నప్ప గారి నాగిరెడ్డి అనంతరెడ్డి కుటుంబ సమేతంగా వ ం వ ౕ శి వ రా త్రి సందర్భంగా గునుముక్ల గ్రామ శివాలయంలో అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివ భక్తులు అందరు పాల్గొని కార్యక్రమం దిగ్విజం చేశారు.

## గునుముక్ల గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** మండలంలోని గునునుక్ల గ్రామంలో ఐదు లక్షల రూపా యల నిధులతో సిసి రోడ్లు ప్రారంభం చేశారు ఇట్టి కార్యక్రమంలో చంద్ర శేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, కే బాబు, కె తిమ్మయ్య, మరాఠీ రవి కుమార్, జి క్రాంతి మోహన్, సురేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, రామాంజనేయులు, బాలప్ప పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య



**గద్వాల మేజర్‌న్యూస్ :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని అర్ %ఒ% బి రోడ్డు నుండి దేవాలయం వరకు 40 లక్షల వ్యాయామంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను గద్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య పరిశీలించారు అనంతరం అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేసి భక్తులకు రోడ్డు అందుబాటులోకి తీసుకురావాలని రోడ్డు నిర్మాణంలో ఎక్కడ కూడా లోపాలు తలెత్తకుండా నాణ్యమైన సిసి రోడ్డు వేసి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. వీరి వెంట అమరవాయి కృష్ణారెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, గోవిందు, మల్దకల్ మాజీ ఉపసర్పంచ్ సికిన మల్దకల్, పెద్దొడ్డి మాజి సర్పంచ్ రఘుపతి, పెద్దోడి రామకృష్ణ, సదలోనిపల్లి గోపాల్, చిన్న కిష్టన్న, ఏసేపు తదితరులు ఉన్నారు.

# వంశీచందర్ రెడ్డి గెలుపు కొరకు అందరూ కష్టపడాలి

## - ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి ముదిరాజ్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాలమూరు ప్రజా గొంతుకను పార్లమెంటులో వినిపించేందుకు, పాలమూరును మరో కోనసీమగా మార్చే ప్రయత్నంలో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలమూరు ప్రజాగోస, పాలమూరు ప్రజా సమస్యల గురించి పరిపూర్ణ అవగాహన గల యువకుడు, విద్యావేత్త, మాజీ శాసనసభ్యులు రైతు కుటుంబ నేపథ్యం గల డాక్టర్. చల్లావంశీ చంద్‌రెడ్డిని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కె.సి.వేణు గోపాల్ అధికారికంగా ప్రకటించిన సంధర్భంగా నారాయణపేట నియోజకవర్గం ధన్వాడ మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని ఆనందంతో నృత్యం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గ బాధ్యులు కుంభంశివకుమార్ రెడ్డి, మరియు శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల.రేవంత్ రెడ్డికి, సోనియా గాంధీకి ఇట్టి గెలుపును కానుకగా ఇచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుంటామని అంత వరకు ఏమరపాటుకు తావు లేకుండా, అలసత్వానికి తావివ్వకుండా మూకుమ్మడిగా పార్టీ శ్రేనులందరు ఏకతాటి పైకి వచ్చి వంశీ చంద్ రెడ్డి గెలుపు కై ఆహర్నిషలు కష్టపడతామని తెలియచేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాలమూరు ప్రజా గొంతుకను పార్లమెంటు లో వినిపించేందుకు, పాలమూరు ను మరో కోనసీమ గా మార్చే ప్రయత్నం లో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పాలమూరు ప్రజా గోస, పాలమూరు ప్రజా సమస్యల గురించి పరిపూర్ణ అవగాహన గల యువకుడు, విద్యావేత్త, మాజీ శాసనసభ్యులు రైతు కుటుంబ నేపథ్యం గల డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కె.సి.వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించిన సంధర్భంగా నారాయణపేట నియోజకవర్గం ధన్వాడ మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని ఆనందంతో నృత్యం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గ బాధ్యులు కుంభం శివకుమార్ రెడ్డి, మరియు శాసనసభ్యురాలు డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, సోనియా గాంధీకి ఇట్టి గెలుపును కానుకగా ఇచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుంటామని అంతవరకు ఏమరపాటుకు తావులేకుండా, అలసత్వానికి తావివ్వకుండా మూకుమ్మడిగా పార్టీ శ్రేనులందరు ఏకతాటి పైకి వచ్చి వంశీ చంద్ రెడ్డి గెలుపు కై ఆహర్నిషలు కష్టపడతామని తెలియచేశారు. ఇట్టి కార్యక్రమములో ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.నరహరి ముదిరాజ్, పట్టణ అద్యక్షుడు జెట్రెమ్.లక్ష్మయ్య గౌడ్,కుర్వ మల్లేష్, నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సిలార్ పల్లిలో పెద్దిరాజు పెద్దమ్మ వీధి నాటక ప్రదర్శన






**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు సిల్లారుపల్లిలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శనివారం పెద్దిరాజు, పెద్దమ్మ వీధి నాటకం ప్రదర్శించడం జరిగింది. ఈ నాటక ప్రదర్శన మూడు రాత్రులు ఘనంగా నిర్వహించారు, నాటక మండలి నిర్వాహకులు కుంభం కృష్ణయ్య మాట్లాడుతూ కనుమరుగైపోతున్నటువంటి వీధి నాట కాలకు మళ్లీ పునర్జీవం పోయాలని అందుకు యువ తను ప్రోత్సహించాలన్నారు, యువత ఎక్కువగా తెర పై చిత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో గ్రామాలలో వీధి నాటకాలు కనుమార్గవుతున్నాయన్నారు, ప్రభుత్వం వీధి నాటకాల కళాకారులను గుర్తించి ప్రోత్సహిస్తే మళ్లీ వీధి నాటకాలు ప్రతి గ్రామాలలో పున: ప్రారంభం కావడం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, అంతరించిపోతున్న కలను మళ్లీ జీవం పోసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, సిలార్ పల్లి గ్రామ ప్రజలు, కళాకారులు ఉన్నారు.

## గిరిజన తండాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణలో ఉన్నపలు గిరిజన తండాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్ తెలిపారు. శనివారం మండలంలో ఉన్న రాజు నాయక్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కృషి వల్ల ప్రతి గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హనుమంతు నాయక్, చంద్రశేఖర్ నాయక్, లింబ్యా నాయక్, జగన్నాథ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నూతన చైర్మన్‌కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్గా ఎన్నికైన ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్ ను వనపర్తి జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం కమిటీ ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు డాక్టర్ మురళీధర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో మానవ హక్కుల సంఘం సభ్యులు పాల్గొని మానవ హక్కులకు ఉల్లంఘన జరగకుండా కాపాడాలని సూచించారు అనంతరం అంతర్జాతీయ మానవ హక్కుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిటి శ్యామ్ మాట్లాడుతూ సేవా కార్యక్ర మంలో బాధ్యతాయుతంగా తమ పాత్ర పోషిస్తామని వారు తెలిపారు సన్మానించిన వారిలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు ప్రధాన కార్యదర్శి గద్వాల. ఆంజనేయులు కమిటీ అడ్వైజర్ సభ్యులు బాల ముకుంద, హరిబాబు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ : జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తారా సింగ్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్యకేంద్రనీ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తారా సింగ్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని %ూూాదీ% పరిశీలించి ల్యాబ్లో చేస్తున్నటువంటి పరీక్షల గురించి తెలుసుకోవడం జరిగింది అని అన్నారు అదేవిధంగా ల్యాబ్ రికార్డులను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ సందీప్‌కు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఫార్మసిస్ట్ శ్రీనివాసులు స్టాఫ్ నర్స్ వెంకటమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని శివాలయ దేవస్థానం వద్ద ఆలయ నిర్వహకులు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహా శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారంరాత్రి ఆలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3వేల లీటర్ల వాటర్ బాటిలను ఆలయంకు వచ్చే భక్తులకు అందజేశారు, అదేవిధంగా ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు భీమేశ్వర ఆలయానికి ప్రహరీ చుట్టూ రేకులను ఉప్పల వెంకటేష్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, కొప్పుల శ్రీవాణి, కరుణాకర్, శ్రీనివాసులు, కిషోర్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## భక్తులకు ఉచిత వైద్య శిబిరం




**వంగూరు మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల దేవస్థానంలోని పద్మశాలి సత్రంలో భక్తులకు చారగొండ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేసే భక్తులకు తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు చిలువేరు మల్లమ్మ మల్లప్పల జ్ఞాపకార్థం ఏడవ తేదీ నుండి 9వ తేదీ వరకు మూడు రోజులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి భక్తులకు ఉచితంగా వైద్య సహాయాన్ని అందించి మందులను పంపిణీ చేశారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని సంస్థ అధ్యక్షులు సూర్యనారాయణ పద్మశాలి కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీధర్ పద్మశాలి ఉపాధ్యక్షులు యాదగిరి పద్మశాలి ప్రధాన కార్యదర్శులుచంద్రశేఖర్ పద్మశాలి శ్రీనివాసులు పద్మశాలి కోశాధికారులు చిన్న వీరయ్య పద్మశాలి యాదయ్య పద్మశాలి ప్రారంభించారు. గత 14 సంవత్సరాలుగా డాక్టర్ శ్రీనివాసులు, శ్రీశైలంలో పండుగల సందర్భంగా విచ్చేసే భక్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్రం సిబ్బంది కృష్ణ గోవిందరాజు గిరిధర్ యాత్రికులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం 2వార్డ్ నందీశ్వర అలయం మరియు తెలుగుపేట శివాలయం లో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం, శివభక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమ%శీ%లో పాల్గొన్నా సరిత తిరుపతయ్య. వారితో పాటు డీటీడీసీ నర్సింహా ఇసాక్ నర్సింహులు నాగేందర్ యాదవ్ ఆనంద్ గౌడ్ నెంబర్ నర్సింహా కృష్ణ వర్ధన్ రెడ్డి ఎల్లప్ప భాస్కర్ యాదవ్ జమల్ వెంకన్న గోపాల్ సాంబ మహేష్ పరమేష్ రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీసీనియర్‌నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే కన్నీరే మిగిలింది

- ఆత్మహత్యలే శరణ్యం అంటున్న అప్పాయిపల్లి రైతులు
- కె.సి.అర్ హయాంలో సమృద్ధిగా సాగునీరు, కాంగ్రెస్ హయాంలో కరువు కాటకాలతో పొలాలు
- మండల పార్టీ బృందం



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** శనివారం వనపర్తి మండల పరిధిలోని రైతులు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి నీ కలసి సాగునీరు లేక మా పంటలు పశువులకు మేత కోసం ఇస్తున్నాము మమ్మల్ని ఆదుకోవాలని తమ గోడు వెళ్లబోసుకున్నారు.స్పందించిన నిరంజన్ రెడ్డి వారికి ధైర్యం చెప్పి తాను అండగా ఉంటానని బరోసా ఇస్తూ మండల పార్టీ బృందం ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఆదేశించారు. అప్పాయిపల్లి కిరియా తండాలో కెనాల్ ద్వారా వచ్చే సాగునీటిని నమ్ముకొని 100ఏకరాలు నాటితే 70శాతం నోటికాడికి వచ్చిన పంట నీళ్ళు లేక బోర్ బావులు ఎండిపోయి వరి పంట మూగజీవాలకు మేతగా మారిందని రైతులు వాపోయారు. దేవుల నాయక్ కొందరు మహిళా రైతులు మాట్లాడుతూ గత కె.సి.అర్ ప్రభుత్వంలో యాసంగి పూర్తి పంట కాలం సాగు నీరు ఇచ్చి రైతులను కాపడిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కెనాల్స్ ద్వారా వచ్చే సాగు నీరు ఇవ్వకపోవడం వల్ల సాగు చేసిన పంట మొత్తం ఒట్టిపోయి అప్పుల పాలు అయినామని యాసంగి పంటకు సాగు నీరు ఇవ్వలేమని ప్రభుత్వం ముందే చెప్పివుంటే సాగు చేసే వాళ్ళం కాదు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రైతు ఋణ మాఫీ,రైతు బంధు,ధాన్యం కొనుగోలు బోనస్ 500వంటి హామీలు ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు కె.సి.అర్ హయాంలో వలసల నుండి తిరిగి వచ్చిన మేము మళ్ళీ వలస వెళ్ళే పరిస్థితులను కల్పించిందని అన్నారు. తాండాలో ఒక్కొరైతు 5నుంచి 10ఏకారాలు సాగు చేసి నీళ్ళు లేక పంటలను లూటికి ఇచ్చినామని కన్నీటి పర్యంతమయ్యారు. రైతులను ఓదార్చిన బి.అర్.యస్ పార్టీ బృందం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి నష్టపరిహారం వచ్చేదాకా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. పంటలను పరిశీలించిన బృందంలో మాణిక్యం, ధర్మానాయక్,మాధవ్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, కాస్నానాయక్, దేవర్ల.నరసింహ,మహేశ్వర రెడ్డి,విష్ణు యాదవ్ ,మండ్ల. కురుమూర్తి, నారయణ నాయక్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల అశోక్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాదులో జరగబోయే విజయ సంకల్ప సమ్మేళనంను విజయవంతం చేద్దాం



**అయిజ మేజర్ న్యూస్ :** శనివారం రోజున జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో ఐజలోని బిజెపి మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో ముఖ్యఅతిథిగా హాజరైన మాదన్న మాట్లాడుతూ ఈనెల 12వ తారీకున హైదరాబాద్ నడిబొడ్డు అయిన ఎల్బీనగర్ స్టేడియంలో జరగబోయే విజయ సంకల్ప సమ్మేళనం సభను భూత అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు మండల జిల్లా రాష్ట్ర మరియు వివిధ మోర్చాల నాయకులు తప్పకుండా తరలివచ్చి కేంద్ర హోం మంత్రి అభినవ చానక్యుడు అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొనే విజయసం కల్ప సమ్మేళనం విజయవంతం చేయాలని అన్నారు. మూడవసారి బిజెపిని అధికారంలోకి నరేంద్ర మోడీ మరి ఒకసారి ప్రధానమంత్రి దేశాన్ని హిందూ రాజ్యం గా విశ్వగురు స్థానంలో మోడీని ప్రపంచానికి గురువుగా నిలబడటం కోసం ఈ సమ్మేళనం ను విజయవంతం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు జరిగే ఈ సమ్మేళనం లో విజయనిశై శంఖం పూరించాలి, నాయకులు అందరు సమయానికి స్టేడియం కు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరసింహ శెట్టి, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, మండల అధ్యక్షులు నరసన్న గౌడ, మండల ఉపాధ్యక్షులు భీమన్న, తూముకుంట అంజి, గోపాల్, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, ఏమన్నా రవి, రవి,ప్రాణేష్ మరియు ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే పోలీస్ కవాతు : అదనపు ఎస్పీ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్ :** సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు భరోసా కల్పించేందుకు పోలీస్ కవాతు ( ఫ్లాగ్ మార్చ్) చేపడుతున్నామని అదనపు ఎస్పీ రాములు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు ఐటిబిపి డిప్యూటీ కమాండెంట్ బృందంతో కలిసి జిల్లా కేంద్ర%శీ%లోని 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని చెప్పారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. పరదేశి నాయుడు చౌక్, లైబ్రరీ, రామమందిర చౌక్, బండ్లగేరి, పాత రైల్వే గేట్, వీరన్నపెట్, టీ డి గుట్ట, ఖలీల్ చౌక్, క్లాక్ టవర్, పాన్చౌరస్త, తూరుపు కామన్ మీదుగా 1 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగిన కవాతులో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిస్థాయి నుంచి ఎదిగిన వంశీచంద్ రెడ్డికి టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉంది

- మహబూబ్నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్



**పాలమూరు మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో విద్యార్థినుంచి అంచెలంచెలుగా ఎదిగిన చల్లా వంశీచంద్ రెడ్డికి మహబూబ్నగర్ ఎంపీ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందని మహబూబ్నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్ఎస్ యూఐ నుంచి ఏఐసీసీస్థాయికి వంశీచంద్ రెడ్డి ఎదిగారని, టికెట్ ఇచ్చినందుకు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు.బడుగ, బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తెచ్చి పాలమూరు అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఎంపీ ఎన్నికల్లో వంశీచంద్ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ ముందుండి పనిచేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు కుర్వ నరేశ్, రాఘవేందర్, రవీందర్ ముదిరాజ్, నాగయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భగవంతుకు వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్ గా వ్యాపారం చేసుకొనుటకు ఒక షాపు కేటాయించాలని కోరుతూ శనివారం మార్కెట్ కమిటీ కార్యదర్శి భగవంతు కు కొరివి సురేష్ వినతి పత్రం అందజేశారు. సురేష్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ఉన్న షాప్ నెంబర్ 4, 5లను అద్దెకు తీసుకున్న వారు ఇతరులకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు, షాపు నెంబర్ 4 యజమాని గత 8 సంవత్సరాల నుండి లైసెన్సు రెన్యువల్ చేసుకోలేదని, అట్టి షాప్‌ను ఖాళీ చేయించి కమిషన్ వ్యాపారం చేసే వారికి కేటాయించాలని కోరారు, గత సంవత్సరం నుండి షాపు కేటాయించాలని అధికారులకువిన్నవించుకోవడం జరిగిందన్నారు, ఇప్పటివరకు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని కొరివి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు, రెండు, మూడు రోజుల్లోనే షాప్ నెంబర్ నాలుగును కాళి చేయించి ఇస్తానని మార్కెట్ కార్యదర్శి భగవంతు వెల్లడించారు.

## వనపర్తి మండల బిజెపి అధ్యక్షుడిగా సంద వెంకటేష్ నియామకం

### - వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** బీజేపీ వనపర్తి మండల అధ్యక్షుడిగా కడుకుంట్ల గ్రామానికి చెందిన సంద వెంకటేష్‌ను ఎన్నుకున్నామని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ పేర్కొన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డి నారాయణ మాట్లాడుతూ కడుకుంట్ల గ్రామానికి చెందిన సంద వెంకటేష్ పార్టీ నియమావళికి అనుగుణంగా నడుచుకుంటూ, పార్టీ విస్తరణకు ఎంతో కృషి చేసిన సంద వెంకటేష్ నిబద్ధతను గుర్తించి వనపర్తి మండల రూరల్ అధ్యక్షులుగా నియమించామని తెలిపారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు కదిరే మధు, ఎద్దుల దేవేందర్, పోతు శ్రీనివాసులు, రాజేష్, కాటమోని శ్రీనివాస్ గౌడ్, వాకిటి సుదర్శన్, జైపాల్ రెడ్డి, కొమారి అంజి, రాకేష్ రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు పియు క్రీడాకారుల పయనం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** సౌంత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆలిండియా పోటీలకు పాలమూరు యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పురుషులు మరియు స్త్రీల జట్లు మహారాష్ట్రకు బయలు దేరాయని పియు పిడి డా శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆలిండియా పోటీలకు పాలమూరు యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పురుషులు మరియు స్త్రీల జట్లు 7న దేన్నాన్ పసక్ పాని యూనివర్సిటీ మహారాష్ట్రలో జరుగు ఆలిండియా పోటీలలో 10నుండి 11వరకు జరుగును.క్రీడాకారులకు ట్రాక్ స్యూట్ మరియు టీం యూనిఫామ్స్ అందజేసి క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి విజయం సాధించాలని యూనివర్సిటీ పిడి డావై శ్రీనువాసులు కోరారు. కార్యక్రమంలో ఉపకులపతి లక్ష్మి కుంతి రాథోడ్, మరియు ఇంచార్జ్ రిజిస్ట్రార్ మధుసూజనే రెడ్డి మరియు క్రాస్ కంట్రీ మేనేజర్ వి. సునిత అలాగే కోచ్ మాలాల్ పాల్గొని క్రీడా కారులకు పలు సూచనలు ఇచ్చి విజయం సాధించాలని కోరారు.

## జిల్లా ఫిషర్ మాన్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎన్నిక



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేటలో శనివారం జరిగిన జిల్లా ఫిషర్ మాన్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎన్నిక లో 11 మంది సభ్యులు ఎన్నిక కావడం జరిగిందని జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ బైటన్ పాల్ తెలిపారు.ఈ ఎన్నిక కాబడిన 11 మంది పాలకవర్గ సభ్యులనుండి తేది 12/03/24 నాడు ఉదయము 8.30 గంటలకుల జిల్లా ఫిషరీస్ కార్యాలయంలో అధ్యక్ష,ఉపాధ్యక్ష ,ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు.

# బౌరాపురంలో ముగిసిన చెంచుల పండగ



**లింగాల, మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలో గల భౌరాపురం చెరువు వద్ద శ్రీశైలం కంటే 300 ఏళ్ల ముందుగా వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రభుత్వపరంగా నిర్వహించిన చెంచుల జాతర పండుగ శనివారం మైసమ్మ అమ్మవారి వద్ద శాంతి పూజతో ముగిసింది. ఆదివాసీలు తమ నియమ నిబంధనలు ,ఆచార వ్యవహారాలు, పద్ధతులను తర్వాతి తరాలకు అందించాలనే ఉద్దేశంతో అనాదిగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బౌరాపురం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కొలుస్తూ జాతర నిర్వహించుకుంటున్నారు. ఈనెల 7న ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి చెంచు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో చెంచు పెంటలలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఆరు జిల్లాల నుండి వచ్చే చెంచు గిరిజనులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. చెంచులకు చెంచు గిరిజనేతర భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలుగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకున్నారు. అల్పాహారము, భోజన వసతితో మౌలిక వసతులను కల్పించారు.రాత్రి వేళలో చెంచుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గిరిజన వివిధ శాఖల స్టాల్స్ ఆకట్టుకున్నాయి. శివరాత్రి రోజున నిర్వహించిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, అమ్రాబాద్ జడ్పీటీసి డాక్టర్ అనురాధ దంపతులు భ్రమరాంబిక తరఫున, ఏజీసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి అశ్లేష దంపతులు మల్లికార్జున తరఫున పెద్దలుగా వ్యవహరించి ఎదుర్కొల సేవలో పాల్గొనగా చెంచు గిరిజనులు బౌరమ్మ మల్లికార్జునుల తరఫున రెండు వర్గాలుగా ఏర్పడి చెంచులు నిర్వహించిన పెళ్లి తంతు అందరికీ ఆసక్తి కలిగించింది. భక్తులు తిలకిస్తుండగా చెంచు పెద్దల సాంప్రదాయ రీతిలో వివాహ మహోత్సవాన్ని నిర్వహించారు. చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలో వారిగా ప్రభుత్వ పరంగా పరిష్కరిస్తామని, వచ్చే ఏడాది బౌరాపురంలో కళ్యాణమండపం నిర్మాణంతో పాటు చెంచుల మహాసభ ఏర్పాటు చేస్తామని అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ హామీ ఇచ్చారు. చెంచు గిరిజనులు శనివారం వడి బియ్యం వంటలతో పంక్తి భోజనం చేశారు. మైసమ్మకు శాంతి పూజలతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

## ఖోఖో పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానం




**మక్తల్ మేజర్ న్యూస్:** మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి మహిళల ఖో ఖో పోటీలలో 14 మహిళా జట్లు పాల్గొని గెలుపొందిన విజేతలకు రాష్ట్ర బిజెపి నాయకులు బి. కొండయ్య ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. గెలుపొందిన విజేతలు ప్రథమ స్థానం కల్వకుర్తి జట్టుకు దగదు పదివేలు, ద్వితీయ స్థానం కర్ని జట్టుకు దగదు 5000 వేలు మెమో టోలను, తృతీయ స్థానం నాగర్ కర్నూల్ జట్టుకు ట్రోఫీ , మెడల్స్ ను అందజేసి, 20 మంది మహిళల పీఈటిలను ఘనంగా సన్మానించి ,ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి .గోపాలం తన స్వంత 40,000 వేల రూపాయల ఖర్చుతో మహిళలకు ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అని గోపాలమును అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ పాల్గొన్న 14 మహిళా జట్లకు ప్రోత్సాహ బహుమతులను అందజేశామని, ఈ క్రీడలలో కల్వకుర్తి, నాగర్ కర్నూల్, పెద్దపల్లి ,ధన్వాడ, వనపర్తి, కున్ని, కర్ని, మక్తల్ సాయి జ్యోతి, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, గవర్నమెంట్ స్కూల్, బాయ్స్ హై స్కూల్, శాంతినికేతన్, తిమ్మజిపేట్ పాల్గొన్నాయిని, సాయి జ్యోతి ఉన్నత పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పి ఈ టి లు, రూప, సౌమ్య ,స్వరూప, రెహనా బేగం, పుష్ప ,శిల్ప ,దీప, మీణ కుమారి ,శ్రీలత, దేవకమ్మ, శశికళ, వరలక్ష్మి, జయ, ఉషమ్మ , అమ్రేష్, దామోదర్, శివ శంకర్ రెడ్డి, రమేష్, భాస్కర్, వెంకటేష్ ,సింధు, అనిత, సుష్మ, ఇందు, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవం





**కొకుంట్ల మేజర్‌న్యూస్:** కొకుంట్ల మండల కేంద్రంలోని కొకుంట్ల, ముచింతల, ఇశ్రంపల్లి, రాజోలి, పేరూర్, పుట్టపల్లి గ్రామంలో శనివారం శివపార్వతుల కళ్యాణోత్సవం వైభవంగా కొనసాగింది. ప్రతి ఒక్కరూ ఇంట్లో శివరాత్రి పురస్కరించుకొని ఒక్కపొద్దుతో భక్తులు స్వామివారికి ప్రత్యేకంగా ఉంటూ తాము కోరిన కోరికలు తీర్చుకుంటున్నారు. రాత్రి మొత్తం జాగారం చేస్తూ, మేలుకొని ఉంటూ అనంతరం మరుసటి రోజు ఫలహారాలతో ఒక్కపొద్దును విడుస్తూ స్వామివారిని దర్శించుకుని, నైవేద్యంగా సేవిస్తున్నారు. వివిధ గ్రామాల శివాలయలలో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాల వద్ద కిక్కిరిస్తూ కనబడ్డారు. శివపార్వతుల కళ్యాణోత్సవం మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపల్లి ,కొకుంట్ల ,శివాలయ కమిటీ సభ్యులు, మరియు చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : సీఐ. చంద్రశేఖర్



**మక్తల్,మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఐ.టి.బి.పి, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని సిఐ తెలిపారు.శనివారం రోజు సాయంత్రం ఉట్కూరు టౌన్, తిప్రాస్ పల్లి గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విషయాన్ని విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్‌మార్చ్ నిర్వహించడం జరిగింది అని సిఐ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ, బి.శ్రీనివాసులు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డిని కలిసిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా నియమించబడిన మా జీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డిని కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రిగా రాజకీయ, పరిపాలన అనుభవం కలిగిన చిన్నారెడ్డికి కేబినెట్ హోదా కల్పించి పరిపాలనలో భాగస్వాములు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,చిన్నారెడ్డి రాజకీయంగా ఎంతో మందిని ఉన్న త స్థానంలో నిలిపారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ఎంతోమంది రాజకీయా ల్లోకి వచ్చారని, చిన్నారెడ్డిని ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకునిగా కాంగ్రె స్ పార్టీలో కొనసాగుతున్నానని మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జితేందర్ రెడ్డి తెలిపారు.

## ఎంపీగా వంశీని గెలిపించుకుందాం

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డిని ప్రకటించడం జరిగిందని, ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేశారని, ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు తరపున బరిలో ఉన్న వంశీ చంద్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. అంతకుముందు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలాపూర్ యాదయ్య, పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వంశీ చంద్ రెడ్డి విజయ ఢంకా మోగించడం ఖాయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.యాదయ్య, శంకరయ్య, కిష్టయ్య. మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు నజీర్ బేగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ నాయక్, రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనెల రమేష్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ చింతకింది కృష్ణ, మండల యువ నాయకులు వనపర్తి రమణ, గడ్డం శ్రీను నాయక్, మేకల శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు



**దేవరకద్ర (కౌకుంట్ల)మేజర్ న్యూస్:** మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి .మధుసూదన్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా వారిని ఘనంగా శాలువతో సన్మానించిన దేవాలయ కమిటీ సభ్యులు మరియు పూజారులు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి మరియు కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సింపొజియంలో పీయూ స్కాలర్ కు బెస్ట్ పోస్టర్ అవార్డు




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్ లో నేచర్ ఇన్స్పైర్డ్ ఇన్నిటిటివ్ ఇన్ కెమికల్ ట్రెండ్స్ అనే అంశంపై జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ సింపొజియంలో పాలమూరు యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో డా ఎన్.చంద్రకిరణ్ పర్యవేక్షణ లో పీహెచ్డీ చేస్తున్న స్కాలర్ విజయలక్ష్మి కి బెస్ట్ పోస్టర్ అవార్డు వచ్చిందని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏ తెర్మో రెగ్యులేటెడ్ హైలీ రీజియో సెలెక్టివ్ మోనో అండ్ డై హలొజినేషన్ అఫ్ ఫేనాల్స్ అండ్ అమైన్స్ ఇన్ వాటర్ బై లూయిస్ బేస్ అడక్ట్స్ %శి% అస్ గ్రీన్ రీజెంట్స్ అనే అంశంపైన పరిశోదన పత్రాన్ని సమర్పించారు. %×%ఐ ఐసిటి డైరెక్టర్ డా శ్రీనివాస్ రెడ్డి నగదు తో పాటు ప్రశంస పత్రాన్ని విజయలక్ష్మికి అందజేశారు. ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్, ఇంచార్జ్ రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, నూర్ జహాన్ తదితర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## పాలమూరు యంపీగా వంశీచంద్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### - మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ కుమార్



**మక్తల్, మేజర్‌న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయబోయే చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మఖ్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్ కుమార్, సీనియర్ నేత కట్టా సురేశ్‌గుప్తా కోరారు. పాలమూరు యంపీ టికెట్ వంశీ చందర్ రెడ్డికి కేటాయించడంతో మఖ్తల్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చడం తోపాటు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ గత యంపీ ఎన్నికల్లో ఎవరూ ముందుకు రాకపోయినా వంశీచంద్ రెడ్డి ధైర్యంగా పోటీలో నిలబడి గణనీయమైన ఓట్లు సాధించారని, తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేలో ముందంజలో ఉన్నా టికెట్ ను ఇతరులకు త్యాగం చేశారని గుర్తు చేశారు. మఖ్తల్ లో 17 వేలకుపైగా వాకిటి శ్రీహరికి మెజారిటీ వచ్చిందని, అంతకు రెండింతలు 35 వేల మెజారిటీని వంశీచందర్ రెడ్డికి అందించి, భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు క్రిష్ణయ్య గౌడ్, యంపీటీసీ రామలింగం, కావలి తాయప్ప, మందుల నరేందర్, బి.వెంకటేశ్, సత్యారం రవి, వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, రాఘవేందర్ గౌడ్, నగేశ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షంవ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దోండ్లపల్లి గిరి గౌడ్



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డికి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శుక్రవారం జాబితా విడుదల చేయడం పట్ల శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దోండ్లపల్లి గిరి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో అందరికన్నా ముందుగా మహబూబ్ నగర్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి పేరును అధిష్టానం సూచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారన్నారు. మరోవైపు వంశీచంద్‌రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు బాగా దగ్గర అయ్యారని గిరి గౌడ్ పేర్కొన్నారు. అధిష్టానం అధికారికంగా ప్రకటించిన జాబితాలో వంశీ చంద్ రెడ్డి పేరు ఉండడంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారని, వంశీ చంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవడం కోసం పార్టీ తరపున కృషి చేస్తామని ఈ సందర్భంగా గిరి గౌడ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు బండి నాగరాజు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా వంశీ చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి ని పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శుక్రవారం మొదటి జాబితాలో ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నానని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి ని ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. వంశీ చందర్ రెడ్డి నియోజకవర్గాలలో పాదయాత్ర చేసి ప్రజలలో గుర్తింపు పొందడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ గెలవాలని ప్రత్యేక పూజలు

### - వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ బచ్చు రాము



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రెండవ కాశీగా పిలువబడే కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ భారీ మెజారిటీతో గెలవాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వనపర్తి బిజెపి టౌన్ ప్రెసిడెంట్ బచ్చు రాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ 2 లక్షల మెజారిటీతో గెలవడంతో పాటు, ఈసారి బీజేపీ పార్టీ 400 సీట్లు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రజలకు మంచి శుభవార్త చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉజ్వల సిలిండర్ వందరూపాయలు తగ్గింపు చేయడంతో తెలంగాణ రాష్ట్ర తరపున నరేంద్ర మోడీకి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.

## శివయ్యకు ఘనంగా పూజలు



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** చిన్నంబాయిమండల పరిధిలోని గూడెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్వామివారిని వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహించిన ఈ కార్యక్రమ నిర్వాహకులు గుమ్మడం శివ సాగర్ గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, రైతు కమిటీ అధ్యక్షుడు క్యాతూర్ రాముడు, రంగస్వామి నాయుడు, బిచ్చన్న వెంకటస్వామి, లక్ష్మోజి, బాలకృష్ణ, బాలిస్వరి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెల్లెలు కనబడుటలేదు అని అన్న పోలీసులకు ఫిర్యాదు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కామారం వెంకటేష్ చెల్లెలు కామారం అలివేలు గత పదిహేను సంవత్సరాల క్రితం పగిడ్యాల గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు ఇచ్చి వివాహం చేయగా సంవత్సరం తర్వాత మతిస్థిమితం కోల్పోయిన అలివేలు ఇంటి నుంచి చుట్టుపక్కల గ్రామాలలో తిరిగి వచ్చేదని గత ఫిబ్రవరి 15తేదీన తమ స్వంత గ్రామం నుంచి వెళ్లిపోయిందని మళ్ళీ అలివేలు కనబడుటలేదు అని నవాబ్ పేట పోలీసు స్టేషన్ లో అలివేలు అన్న కామారం వెంకటేష్ చెల్లెలు ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మల్లేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు బంక మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రము లోని స్టార్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నారాయణపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సి ఐ శివ శంకర్




**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** శని వారం సాయంత్రం నారాయణపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బి. శివశంకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా సిసిఎస్ పోలీస్ స్టేషన్లో సిఐ గా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట సిఐ గా రావడం జరిగింది ఇంతకుముందు నారాయణపేట సీఐగా ఉన్న భగవంత్ రెడ్డి చార్మినార్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్ పెక్టర్‌గా బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నారాయణపేట నూతన సిఐ మాట్లాడుతూ నారాయణపేట ప్రజలకు అందుబాటులో ఉంటు శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు.

# నర్వ మండలంలో అత్యధిక ఓట్లు వేసి వంశీచందర్ రెడ్డిని గెలిపించాలి

### - నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్



**నర్వ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి కి టికెట్ రావడంతో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు. శనివారం రోజు నర్వ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాలమూరు ప్రజా గొంతుకను పార్లమెంటులో వినిపించేందుకు పాలమూరును భారతదేశంలోని ఉన్నతమైన నియోజకవర్గంగా మార్చే ప్రయత్నంలో పాలమూరు ను పచ్చని పొలాల వైపు పాలమూరు ప్రజా సమస్యల గురించి పరిపూర్ణ అవగాహన కలిగిన యువ నాయకుడు విద్యావేత్త మాజీ శాసనసభ్యులు రైతు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఆహ్వానితులు పార్టీ కోసం తపించిపోయే కార్యకర్తలే నా ధైర్యం కార్యకర్తలే నా బలం ప్రజలే నా బలగం అనే నాయకునికి అవకాశం తగ్గడం మా అందరికీ ఎంతో సంతోషకరం అంటూ రాబోయే ఎన్నికలలో మక్తల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కన్నా నర్వ మండలంలో అత్యధిక ఓట్లు వేసి వంశీచందర్ రెడ్డి అన్న గారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సుమన్ ,జిల్లా నాయకులు డి కృష్ణ రెడ్డి, బోల్బండ వెంకటేష్, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి ,నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, పాతర్చేడ్ లంకాల మహేష్, ప్రధాన కార్యదర్శి నాగన్న గారి వివేకవర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్, కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి , మరికల్ మండల నాయకులు చిన్నోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి ,కిసాన్ సెల్ అధ్యక్షులు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం నరేష్ కుమార్, కాల్వల జగదీష్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి విజయ్ ,నర్వ గ్రామ ప్రధాన కార్యదర్శి ఆటో అయ్యప్ప రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపాటి నరసింహ, లంకల గ్రామ అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ ,లక్కర్ దొడ్డి గ్రామ అధ్యక్షులు పెద్ద మల్లేష్ ,కల్వల గ్రామ అధ్యక్షులు రాకేష్, బెక్కర్ పల్లి ఉపాధ్యక్షులు మన్సూర్, కుమార్ లింగంపల్లి గ్రామ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గాజులయ తాండ గ్రామ అధ్యక్షులు రామ్ సింగ్ నాయక్, మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇప్పటూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలు : ముఖ్యఅతిథిగా ఎస్సై అభిషేక్ రెడ్డి





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామంలో శివాంజనేయ స్వామి దేవాలయం వద్ద శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ గ్రామ పెద్దలు యువతను ప్రోత్సహించి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై అభిషేక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తుంది అని అన్నారు. యువత క్రీడా నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత దేవాలయ కమిటీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి పదివేల రూపాయలు రెండవ బహుమతి ఐదు వేల రూపాయలు మూడవ బహుమతి రెండున్నర వేల రూపాయలు బహుమతిగా ప్రదానం చేశారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలో నల్లకుంట కాలనీలో నల్లకుంట శివాలయం నందు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగినది మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కళ్యాణం కు దంపతులకు కూర్చున్న మాల పెద్ద నరసింహయ్య శెట్టి దంపతులు మరియు కే నాగేశ్వరరావు పోలీస్ దంపతులు కళ్యాణం ఘనంగా జరిపించారు పూజారిశర్మ కళ్యాణమైన తరువాత అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నల్లకుంట శ్రీనివాస కాలనీ మరియు ఇతర కాలం నుంచి వచ్చిన భక్తులు మహిళలు మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని ఆ దేవుని ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమము శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగినది ఆలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్ మరియు ప్రధాన కార్యదర్శి బొట్టు సుధాకర్ కోశాధికారి శాసనూరు నాగరాజు మరియు ఉపాధ్యక్షులు వెంకట్రాములు సార్. నల్లా రెడ్డి పరమాల రాంరెడ్డి సోనీ వెంకటేష్ అల్లంపల్లి వెంకటేష్ కటిక బాలాజీ అర్జున్ రావు ప్రభాకర్ శెట్టి. రాజశేఖర్ రెడ్డి వాల్మీకి రాజు పోలీస్ నాగేష్ గట్టు శేఖర్ మేదర్ శేషన్న పెట్రోల్ బంక్ నాగేందర్ నల్లకుంట యువకులు అందరూ ఈ యొక్క కళ్యాణంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ఘనవిజయంగా జరిపించడం జరిగినది ఆ శివుని ఆశీస్సులు పొందడం జరిగినది.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన గొల్ల శాంతయ్య అనారోగ్యంతో మృతి చెందినతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలను ఆర్థిక సహాయం కింద పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికిఅందజేశారు గ్రామానికి చెందిన గొల్ల శాంతయ్య మృతి చెందడంతో ఈ విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆచారి ఎంపీటీసీ అమ్రు నాయక్ రాజబాబు రెడ్డి రాజ వర్ధన్ గౌడ్ ఎల్లయ్య గురుపాషారెడ్డి గొల్ల బురాన్‌లో ఉన్నారు.

## తొలి దళిత కవి పుస్తక ఆవిష్కరణ

### - ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** తొలిదళిత కవి శ్రీ దున్న ఈ దాస్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం మండలపరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలిదళిత కవి దున్న ఇద్దాస్ గారి పుస్తక అవిష్కరణ కార్యక్రమలో పాల్గొనడం చాలా సంతోషకరమని కవులు కళాకారులకు పుట్టినిల్లు ఈ నల్లమల్ల ప్రాంతమని ప్రజలను మేల్కొల్పే రచనలు రాయడం ప్రజలలో కొత్త వర్మ సృష్టించడం చైతన్య పరచడం కవులకు కళాకారులకు సాధ్యమని వారన్నారు అదేవిధంగా జై భారత్ సంస్థ ఫౌండర్ రమణమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి స్థానిక నాయకులు యాదిరెడ్డి ఎంపీటీసీ భూరం మల్లేష్ యాదవ్ దళిత నాయకులు గుడ్డటి బాలరాజ్ కాసిం వివిధ సంఘాల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

### - స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలని స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ అన్నారు. శనివారం స్వామివివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక కల్వకుర్తి మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలకు నారి శక్తి - ఫిట్నెస్ రన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ దేశంలో అనేక రంగాల్లో మహిళలదే పై చేయి ఉందని తెలిపారు, దేశం కొసం పోరాటం చేసిన స్ఫూర్తివంతమైన ఎందరో మహిళ మూర్తులైన ఝాన్సీ లక్ష్మి బాయ్, సావిత్రి బాయ్ పూలేలను ఆదర్శంగా తీసుకోవాలి విద్యార్థినిలకు సూచించారు, అనంతరం ఫిట్నెస్ రన్నింగ్ లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు, మై భారత్ బ్యాడ్జిలు అందజేశారు. కార్యక్రమంలో సేవాబృందం సభ్యులు చింటూ, పాఠశాల పి.ఇ.టి సింధూ, విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

## బుధవారం జిల్లా ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మార్చ్ నెల 13-03-2024 బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్‌నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు,సాధారణ పరీక్షలు,కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.రోగులకు పై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని,కంటి ఆపరేషన్ కు అర్హులై ఉంటేనే పంపడం జరుగుతుందని తెలిపారు మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా తీర్పు భిన్నంగా ఉండబోతోంది

### - ఎం.ఎల్.సి ఎన్నికలో మనదే విజయం - కాంగ్రెస్ పార్టీవి ఆరు గ్యారెంటీలు కావు 420హామీలు
### - వనపర్తి మండల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాతీర్పు భిన్నంగా ఉండబోతుందని మాజీ మంత్రి పేర్కొన్నారు. శనివారం వనపర్తి మండల బి.అర్. యస్ పార్టీ కార్యకర్తల సమావేశం అధ్యక్షులు మాణిక్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.అర్ తెచ్చిన తెలంగాణ లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలేని హామీలు రైతు ఋణమాఫీ, రైతుబంధు, ధాన్యంకొనుగోలు బోనస్ 500ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తిసిందని అని ఇట్టి విషయం ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. సాగునీరు కె .సి. ఆర్ పొదుపుగా వాడి రైతులకు ఏప్రిల్ వరకు అందించామని నేడు కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజున కెనాల్స్ ఎండిపోయి రైతులను ఇబ్బంది పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు పార్టీలో మిగిలిన నాయకులు నికార్సైన వారు ఉన్నారని మీమీద నాకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని అంతే విశ్వాసముతో కసిగా పని చేసి పార్లమెంట్, ఎం.ఎల్.సి ఎన్నికలో విజయం సాధించాలని కోరారు కష్టకాలములో నాతో కలసి ఉన్నవాళ్లకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ కొత్తగా పనులు చేస్తుందనే నమ్మకం లేదని మన హయాములో మంజూరు ఇచ్చిన పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేకత మొదలైంది అని ఈ రెండునెలలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో మాణిక్యం,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,పి. రమేశ్ గౌడ్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ సీనియర్ నాయకులు బి.లక్ష్మయ్య,కురుమూర్తి యాదవ్, జి.రాములు యాదవ్,చెన్న రాములు, కోళ్ల.వెంకటేష్,చంద్రశేఖర్ నాయక్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్, ఎం.పి.టి.సిలు రంగారెడ్డి, ధర్మానాయక్, ధర్మ శాస్త్రి, శ్రీనివాసులు, రాజేశ్వరి, భానుప్రకాష్, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, విష్ణు యాదవ్, కదుకుంట్ల. బాలకృష్ణ, దేవర్ల. నరసింహ, దేవేందర్ నాయుడు, కస్నా నాయక్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ : అదనపు ఎస్పీ నాగేంద్రుడు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు, శాంతి యుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని,ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడమే లక్ష్యం అని అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. శనివారం సాయంత్రం ఎస్సై వసంత అధర్వంలోదామరగిద్ద టౌన్, మండలంలోని సమస్యత్మక గ్రామం అయినా మద్దెల బిడ్ గ్రామం లో జిల్లా పోలీసులు కేంద్రం సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విషయాన్ని విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగాలతో కలిసి జిల్లా పోలీసు సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో %బా×% వసంత, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వరుడిని దర్శించుకున్న ప్రముఖులు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని చిన్న వడ్డేమాన్ గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ రామలింగేశ్వరుని జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణమ్మ, ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .మహాశివరాత్రిలో ప్రధాన ఘట్టమైన లింగోద్భవ కాలంలో శ్రీరామలింగేశ్వరునికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సృష్టికి మూలమైన పరమశివుని ఆశీస్సులతో ప్రతిఒక్కరూ ఆనందంగా జీవించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.వీరి వెంట విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆలయ ఫిట్ పర్సన్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘనపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903